రాగం :
తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి
సంగీతం :
గానం :

# 79. జయ భారతమాతా

ప॥ జయ భారతమాతా - జయ దివ్యచరితా
జయ వీరసమ్మానితా - జయ శాంతిసంశోభితా ॥జయ॥

చ॥1 ఉత్తుంగ హిమవన్నగ - మకుటాభరణాయుతా
సంపత్తరంగ మందాకినీ - సురఝురీ గమన పరిపూతా ॥జయ॥

చ॥2 వివేకానంద చరణారవింద - పులకాంకిత హృదయాంతరితా
వ్యాసవాల్మీకి విద్వద్వరేణ్య - విభ్రాజకీర్తి కవితాస్తుతా ॥జయ॥

చ॥3 సకలాగమ నిధాన పూజితా - సంసేవ్యమాన సంకీర్తితా
సత్యవ్రతా దీక్షామతా - సంస్తవ్యమాన గాంధీమతా ॥జయ॥

చ॥4 జాజ్వల్యమాన ఘనచరితా - సకల సద్గుణ సమేత జనతా
నిరతామృత ప్రదాన చరితా - సమైక్య భరతఖండ మాతా ॥జయ॥